ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 01.06.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ మధ్య న్యూఢిల్లీలో ఈరోజు విస్తృతస్థాయి చర్చలు జరిగాయి.

2. భారత్-ఒమన్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఈరోజు నుండి అమలులోకి వచ్చిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు.

3. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

4. గుజరాత్, కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**MEA BRIEFING MYANMAR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ మధ్య న్యూఢిల్లీలో విస్తృతస్థాయి చర్చలు జరిగాయి. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, రక్షణ, భద్రత, సరిహద్దు నిర్వహణ, అభివృద్ధి సహాయం, సాంస్కృతిక మార్పిడి, ప్రాంతీయ పరిస్థితులపై ఇరు నేతలు చర్చించారు. చర్చల అనంతరం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి మీడియాతో మాట్లాడుతూ...

వాణిజ్యం, పెట్టుబడులు, అభివృద్ధి సహకారం, ఆరోగ్యం, విద్య, ఇంధన రంగాలలో మరింత సన్నిహితంగా పనిచేయడానికి ఇరుపక్షాలు ఆసక్తి చూపినట్లు తెలిపారు.

**S/B FOREIGN SECRETARY**

మయన్మార్ సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతకు భారత్ ఇచ్చే మద్దతును నరేంద్రమోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. భారత భద్రతకు ముప్పు కలిగించే ఎలాంటి చర్యలకైనా మయన్మార్ భూభాగాన్ని అనుమతించబోమని ఆ దేశ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత్-మయన్మార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2 బిలియన్ డాలర్లకు పైగా ఉందని పేర్కొన్నారు.

NSD

**PREZ-MYANMAR PREZ**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు. ఉమ్మడి బౌద్ధ వారసత్వంపై ఆధారపడిన ఇరు దేశాల బంధాన్ని ఇరు నేతలు గుర్తు చేసుకున్నా రు. మయన్మార్‌లో శాంతి స్థాపనకు భారత్ నిరంతర మద్దతిస్తుందని ముర్ము పునరుద్ఘాటించారు.

NSD

**GOYAL- INDIA -OMAN CEPA**

భారత్-ఒమన్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఈరోజు నుండి అమలులోకి వచ్చిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ గోయల్... ఇది కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదని, ఇరు దేశాల మధ్య ఉన్న నాగరికత విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా మొదటి రోజు నుంచే ఒమన్ మార్కెట్లో భారత్‌కు 98 శాతం టారిఫ్ లైన్లపై సుంకం లేని ప్రవేశం లభిస్తుంది. దీనివల్ల భారతీయ కార్మికులు, ఎంఎస్‌ఎంఈలు, టెక్స్ టైల్స్, ఫార్మా, ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్లో భారీ ప్రయోజనం చేకూరుతుందని మంత్రి వివరించారు.

బైట్ ... పియూష్ గోయల్

NSD

**EVE INDIA-AUSTRALIA DEFENCE**

న్యూఢిల్లీలో జరిగిన రెండవ భారత్-ఆస్ట్రేలియా రక్షణ మంత్రుల సమావేశంలో ఇరు దేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రాంతీయ భాగస్వాములతో సహకారాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ సహ-అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంతర్జాతీయ చట్టాలకు లోబడి సముద్రయాన స్వేచ్ఛ, విమాన ప్రయాణ హక్కులు, అడ్డంకులు లేని వాణిజ్యాన్ని ఇరుపక్షాలు సమర్థించాయి. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన మొదటి సమావేశం తర్వాత ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో సాధించిన పురోగతిని ఇరు నేతలు అభినందించారు. ద్వైపాక్షిక సముద్ర భద్రతా సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు, 'జాయింట్ మారిటైమ్ సెక్యూరిటీ కొలాబరేషన్ రోడ్‌మ్యాప్'ను ఖరారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**INTER- MINISTERIAL**

దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిణామాలపై న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ... ఇంధన సరఫరా సజావుగా సాగేలా అన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రీటెయిల్ అవుట్‌లెట్లలో పెట్రోల్, డీజిల్‌ను ఎప్పటికప్పుడు నింపుతున్నాయని తెలిపారు. గత మూడు రోజుల్లో 1 కోటి 21 లక్షలకు పైగా ఎల్పీజీ బుకింగ్‌లు రాగా, 1 కోటి 22 లక్షలకు పైగా డెలివరీలు జరిగాయని చెప్పారు. ఇందులో దాదాపు 95 శాతం డెలివరీలు OTP ద్వారానే పూర్తయ్యాయని వివరించారు.

బైట్ ... సుజాత శర్మ

NSD

**రాజ్యసభ**

రాజ్యసభలో 27 స్థానాలకు, మూడు రాష్ట్రాల శాసనమండళ్ళకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈరోజు నుంచి నామినేషన్ల దాఖలు అధికారికంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్నాటక, మిజోరం రాష్ట్రాల నుంచి ద్వైవార్షిక ఎన్నికల ద్వారా 24 రాజ్యసభ స్థానాలు భర్తీ అవుతాయి. మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల నుంచి ఒక్కో ఉప ఎన్నిక జరుగుతుంది. బిహార్ శాసనమండలికి 10, కర్నాటకకు 7 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

డెస్క్

**SC-NEET**

నీట్-యూజీ 2026 పునఃపరీక్షను ప్రస్తుతం ఉన్న ఆఫ్‌లైన్ విధానానికి బదులుగా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించింది. పరీక్ష రద్దు అయిన తర్వాత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఈ సమయంలో పునఃపరీక్షను సిబిటి మోడ్‌లో నిర్వహించే ప్రసక్తే లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను కోర్టు జూలై 27వ తేదీకి వాయిదా వేసింది.

NSD

**JEE RESULTS 2026**

జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీ పరీక్ష ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఫలితాలను చూసుకోవచ్చని ఐఐటీ రూర్కీ తెలిపింది. ఈ ఏడాది శుభమ్ కుమార్ 360 మార్కులకు గాను 330 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. కబర్ చిల్లర్-329, జతిన్ చాహర్-319 మార్కులతో వరుసగా రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు.

(DESK)

**IMD**

గుజరాత్, కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రేపటి వరకు ఇటువంటి పరిస్థితులే కొనసాగుతాయని ఆ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

NSD

**SUMAN KALYANPUR-LAST RITES**

ప్రముఖ సినీ నేపథ్య గాయని సుమన్ కళ్యాణ్‌పూర్ అంత్యక్రియలు ఈరోజు ముంబైలో ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. నిన్న రాత్రి ముంబైలోని ఆమె నివాసంలో కన్నుమూశారు. కళ్యాణ్‌పూర్ వయసు 89 సంవత్సరాలు. భారతదేశపు అత్యంత ప్రసిద్ధ గాయని లలో ఒకరైన ఆమె, మరాఠీ భావగీతాలు, హిందీ చలనచిత్ర సంగీతంలో ప్రముఖ పాత్ర పోషించారు. సుమన్ కళ్యాణ్‌పూర్ మృతి పట్ల మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

NSD

## ANNAPURNA DEVI-RANCHI

కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి రాంచీలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కలుసు కున్నారు. వినోబా భావే విశ్వవిద్యాలయం నుండి సర్ జె.సి. బోస్ విశ్వవిద్యాలయానికి అనుబంధ మార్పు వల్ల కోడర్మా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యకు సానుకూల పరిష్కారం లభిస్తుందని ఆశిస్తూ , కేంద్ర ప్రజా సంక్షేమ పథకాల అమలుపై కూడా ఇరువురు నేతలు చర్చించారు.

NSD

**SANJIO** **EP-I** **01.06.26**

**MEA BRIEFING MYANMAR**

Prime Minister Narendra Modi and visiting Myanmar President U Min Aung Hlaing today held detailed talks on the entire gamut of bilateral issues which covered trade and economic ties, defence and security related issues, border management, development assistance, cultural exchanges as well as regional

situation. Briefing media in New Delhi after the talks between the leaders, Foreign Secretary Vikram Misri said both sides expressed an interest in forging closer cooperation, particularly in the areas of trade and investment, development cooperation, health, education, and energy. He said both sides underlined the importance of connectivity for people to people contacts and agreed to work as quickly as possible towards completion of Kaladan Multi Modal Transit Transport project.

**(S/B FOREIGN SECRETARY)**

Foreign Secretary said Prime Minister reaffirmed India's support for the sovereignty and territorial integrity of Myanmar and both sides underscored the importance of preventing the misuse of territory for activities inimical to their security interests. Mr Misri said the President of Myanmar reiterated the assurance that Myanmar's territory will not be permitted to be used against India's security interest.

**(S/B FOREIGN SECRETARY)**

Mr Misri said Myanmar is an important country and a neighbour with who India shares a border of 1643 kilometres. It sits at the confluence of India's Neighbourhood First, Act East as well as MAHASAGAR and Indo Pacific policies. Bilateral trade between India and Myanmar stands at over 2 billion dollars.

On enhancing economic cooperation in critical minerals and rare earths, the Foreign Secretary said issues related to critical minerals and rare earths did come up during the discussions today. He said there was an understanding that the two governments and the entities from the two countries would continue to keep in touch on these issues and take forward cooperation in these areas.

Replying to another query, the Foreign Secretary said Prime Minister Modi did raise the matter of former State Counsellor of Myanmar Aung San Suu Kyi and the discussion was in the context of the peace process which has been underway in Myanmar for quite some time. He underlined that India's engagement with Myanmar is not intended to be a commentary on the internal political arrangements in that country. He said India has always put forward on its thoughts on issues related to democracy, the peace process, inclusion and to the importance of having all stakeholders as part of the dialogue at the table.

**<><>Suparna/1638**

**SANJIO EP – I 01.06.2026**

**SC-NEET**

The Supreme Court today refused to entertain a plea seeking that the

NEET-UG 2026 re-test be conducted in computer-based test mode instead of the existing pen-and-paper format. A bench of Justices P. S. Narasimha and Aravind Kumar said there was no question of conducting the re-examination in CBT mode, noting that the National Testing Agency, NTA, is already facing multiple challenges after the cancellation of the examination. The court posted the matter for hearing on the 27th of July.

**<><><> TAPAN/PTI/1603**

**SANJIO EP-1 01/06/2026**

**GOYAL- INDIA -OMAN CEPA**

Union Minister for Commerce and Industry Piyush Goyal has said that India-Oman Comprehensive Economic Partnership Agreement - CEPA which was signed six month ago, has come into force from today. Addressing media in New Delhi, Mr Goyal said that CEPA is not simply a trade agreement, it is a statement of civilisational trust. Mr Goyal said that this comprehensive agreement will add a new momentum to India's ties with Oman. The Union Minister informed that from day one , India will secure duty free access on 98 percent of Oman's tariff lines covering over 99 percent of India's export to Oman. He added that as this agreement takes effect, India's workers, MSMEs and exporters in various sectors like textiles, sportswear, Agri products, pharma and medical devices, leathers , automobiles and marine products will step on to a preferential access against the competitors in Omani market. Mr Goyal said, this balanced free trade agreement opens doors to India's export to Oman while protecting livelihoods.

**( Byte- Piyush Goyal )**

**<><> Anand / Rishu 1556**

**SANJIO EP-I 01.06.26**

**INTER- MINISTERIAL**

Government has reiterated the availability of sufficient stock of petrol and diesel across the country. Addressing the Inter Ministerial Briefing on Recent Developments in West Asia in New Delhi, Joint Secretary at the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that all Oil Marketing Companies are actively replenishing the petrol and diesel at all retail outlets to maintain smooth supply. On LPG supply, she informed that during the past three days over 1 crore 21 lakh bookings were received while deliveries exceeded 1 crore 22 lakh with around 95 per cent completed through authentication codes. Ms Sharma added that the government has also urged states and union territories to strengthen vigilance against hoarding, black marketing and irregularities in the sale and distribution of LPG, petrol and diesel. She said that 1300 raids were

conducted and seven persons were arrested during the period.

**BYTE- Sujata Sharma**

**<><>SHIVANG/ISHANI/ANAND/1557**

**SANJIO EP-I 01.06.2026**

**EVE INDIA-AUSTRALIA DEFENCE**

India and Australia today affirmed the importance of enhancing cooperation with regional partners to help maintain a free, open, peaceful, stable and prosperous Indo-Pacific. During the second edition of India-Australia Defence Ministers' Dialogue in New Delhi, both the countries underscored the importance of freedom of navigation and overflight, and their strong support for unimpeded trade in the region and other lawful uses of the sea consistent with international law. The meeting was co-chaired by Defence Minister Rajnath Singh and Australian Deputy Prime Minister and Minister for Defence Richard Marles.

In a statement, the Defence Ministry said that during the meeting both the leaders welcomed the significant progress in the bilateral relation, and reflected on the enhanced consultation and cooperation since the inaugural edition of the dialogue in October last year.

The Ministry said that both the ministers welcomed the progress towards realising their Prime Ministers' commitment to renew and strengthen the Joint Declaration on Defence and Security Cooperation. It added that the two sides discussed advancements in bilateral maritime security cooperation and efforts to finalise the Joint Maritime Security Collaboration Roadmap. They also encouraged further cooperation between the Indian Coast Guard and Australia's Maritime Border Command.

The Ministers announced that India and Australia would begin developing a Memorandum of Understanding regarding the Provision of Defence Articles and Defence Services as the next step in deepening defence industrial collaboration. Both the Ministers looked forward to exploring future defence science and technology research cooperation in new technology areas like sensor technologies. The Australian Deputy Prime Minister also invited India to participate in the 2026 Australian Defence Science, Technology, and Research Summit.

**<><><>ANKIT/ ANAND/ 1558**

**SANJIO EP-I 01.06.2026**

**PREZ-MYANMAR PREZ**

President Droupadi Murmu today received Myanmar President U Min Aung Hlaing at Rashtrapati Bhavan. In a social media post, the President said that the shared Buddhist heritage and centuries-old people-to-people bonds lend a unique warmth to India-Myanmar relations. The President said that Myanmar is India's gateway to Southeast Asia. She also conveyed India's steadfast support for Myanmar's pursuit of peace and reconciliation.

**<><>DIPENDRA/RISHU/1829**

**SANJIO::RZ EP-I 01.06.2026**

**ANNAPURNA DEVI-RANCHI**

Union Minister for Women and Child Development and Kodarma MP, Annapurna Devi, paid a courtesy visit to Chief Minister Hemant Soren in Ranchi today. During the meeting, she apprised the Chief Minister of the difficulties being faced by students of Kodarma following the transfer of their affiliation from Vinoba Bhave University to Sir J.C. Bose University. She stated that the issue had been raised with the state government earlier as well and expressed hope that a positive solution would be found in the interest of the students. The two leaders also discussed the effective implementation of various public welfare schemes of the Ministry of Women and Child Development and other central government initiatives, along with several issues of public interest.

**<><><> MAHVISH RAHMAN/ RANCHI/ MAIL/ 1743**

**BS DP-I 01.06.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Gujarat Region, Kerala Mahe, Lakshadweep, Nagaland, Manipur, Tripura, Odisha, Karnataka, Tamil Nadu, Puducherry and West Madhya Pradesh today. According to IMD, Madhya Maharashtra, Odisha and West Madhya Pradesh are expected to experience thunderstorms and hailstorms. The Met Department has predicted thunderstorms and lightning over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Bihar, Jharkhand, Uttar Pradesh, Uttarakhand and West Rajasthan till tomorrow.

**<><><>AKSHIT/1341HRS**